# 'కేతకీ'కి తరలివచ్చిన భక్తజనం



దర్శనానికి క్యూలో భక్తులు

ఝరాసంగం, మే 27 : అమావాస్యను పురస్కరించుకొని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయానికి మంగళవారం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా భక్తులు ఆలయ ఆవరణలోని అమృత గుం డంలో స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. భక్తులు గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్, ఈవో తగు ఏర్పాట్లు చేశా రు. ఆలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై నరేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏడీఏ భిక్షపతి

ఝరాసంగం, మే 27 : పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ ఏడీఏ భిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్టె విత్తనాలైన జనుము, జీలుగ వాడడం వల్ల భూసారం పెరగడంతో పంటలకు అధిక లాభాలు చేకూరడంతో పాటు రైతులకు అధిక దిగుబడి లభిస్తుందన్నారు. 40 కిలోల బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని వారు పేర్కొన్నారు. 50 శాతం రాయితీపై లభించే 40 కిలోల జనుము, జీలుగ బస్తాకు రూ. 2,510 ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా జిరాక్స్‌తో వచ్చి విత్తనాలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఝరాసంగంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో 250 బస్తాలు, ఏడాకులపల్లి సొసైటీలో 150 బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్ కుమార్, సుకుమార్, జ్ఞానం, చరణ్, రైతులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో తిరంగా ర్యాలీ



సదాశివపేటలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

సదాశివపేట, మే 27 : ఆపరేషన్ సిం దూర్ విజయానికి సంఘీభావంగా పట్టణం లో మంగళవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు, హిం దూ సంఘాల ఆధ్వర్యంలో 50 మీటర్ల పొడువు గల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కళామందిరం నుంచి ప్రారంభమైన తిరంగా ర్యాలీ చెన్న బసవేశ్వర మందిరం, గడి మైసమ్మగుడి, శాస్త్రిరోడ్డు, బస్టాం డ్, సిద్దాపూర్‌గౌని, గాంధీచౌక్ నుంచి బసవేశ్వర మందిరం వరకు చేరుకున్నది. ఆపరేషన్ సిందూర్ భారతదేశ ఘన విజయమని, పాకిస్తాన్ ఉగ్రవాదుల్లో వణకుపుట్టే విధంగా నిలిచిన భారత సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి



ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా

జహీరాబాద్, మే 27 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా అన్నారు. మంగళవారం మొగుడంపల్లి మండలంలోని జంబర్‌భౌళీ తండాలో ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. రాయిపల్లి తండాలో పర్యటించి నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి సంజయ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## డంపింగ్‌యార్డు అనుమతులు రద్దు చేయాలి



రిలే నిరాహారదీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

గుమ్మడిదల, మే 27: ప్యారానగర్ డంపింగ్ యార్డుకు ఇచ్చిన అనుమతులు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని నల్లవల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని నల్లవలి గ్రామంలో డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు 113 రోజుకు చేరుకున్నాయి. రైతు జేఏసీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జాతరలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

జిన్నారం, మే 27 : జిన్నారం మండలం అందూరు గ్రామంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ యువజన నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

అందోల్, మే 27 : ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు జోగిపేట ఎస్సై పాండుగౌడ్ మంగళవారం తెలిపారు. జోగిపేటకు చెందిన మంగళి శ్రీకాంత్ (41) శివాజీ నగర్‌లో ఉంటున్నాడు. కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మంగళవారం ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికులు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆర్థిక ఇబ్బందులతోనే భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## డీఎస్పీకి సన్మానం



డీఎస్పీ ప్రభాకర్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్

పటాన్‌చెరు, మే 27 : పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్‌ను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మంగళవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు ఐలాపూరం మాణిక్ యాదవ్, సీసాల రాజు, నవీన్‌రెడ్డి, సత్యనారాయణ, కారు రాజు, అజ్మత్, మెట్టు కల్యాణ్ యాదవ్, ప్రభు ఉన్నారు.

# భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ వల్లూరుక్రాంతి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మే 27: రీజినల్ రింగ్ రోడ్డు, నిమ్జ్‌కు భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ నిమ్జ్‌కు 12,500 ఎకరాలకు 7,500 ఎకరాలు భూ సేకరణ చేసి, సేకరించిన భూమికి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయితే రవాణా సులభతరం అవుతూ విద్య, వాణి జ్య, వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏ ర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గ రూపు రేఖలు మారిపోతాయన్నారు. ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు భూములు ఇచ్చిన వారికి నష్ట పరిహారం అందించే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ విషయంపై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు కోసం ఆయా మండలాల్లో గ్రామాల వారీగా చేసిన భూ సేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి, ఆర్డీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాపై నిఘా



చెక్‌పోస్టులో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ పారితోష్ పంకజ్

పటాన్‌చెరు రూరల్/పటాన్‌చెరు, మే 27: గోవుల అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ పారితోష్ పంకజ్ అన్నారు. మంగళవారం పటాన్‌చెరు మండలం ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్‌లో పోలీసులు ఏర్పాటు చేసిన పశువుల అక్రమ రవాణా నియంత్రణ చెక్‌పోస్టును ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పశువుల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉందని ట్రాన్స్‌పోర్టు వాహనాలను కచ్చితంగా తనిఖీ చేయాలన్నారు.

## అధికారుల సూచనలు తప్పక పాటించాలి



రంజోల్ రైతు వేదికలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

జహీరాబాద్, మే 27 : రసాయన ఎరువులు, మందులను అధికంగా వాడితే అనర్థమేనని న్యాల్‌కల్ మండలం బసంతపూర్ ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయలక్ష్మి, కంది వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ రాజేందర్ అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణ సమీపంలోని రంజోల్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ రసాయన ఎరువులు, మందులను వాడడం వల్ల దిగుబడి తగ్గి, పెట్టుబడులు పెరుగుతాయన్నారు. సేంద్రియ వ్యవసాయంపైనే రైతులు దృష్టి పెట్టి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శా స్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలను పండించుకోవాలని సూ చించారు. వాన కాలం సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు తప్పని సరిగ్గా బిల్లులు తీసుకోవాలని, పంటలకు నష్టం జరిగితే పరిహారాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి లావ ణ్య, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## శబ్ద కాలుష్యం వెదజల్లే బైకులపై చర్యలు తీసుకోవాలి

జిన్నారం, మే 27 : బైకుల నుంచి వచ్చే శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలని కోరుతూ స్థానిక నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి బొల్లారం పోలీసులను విజ్ఞప్తి చేశా రు. ఈ మేరకు మంగళవారం ఎస్సై దశరథ్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని యువత, మైనర్లు ఒకే బైక్ పై ము గ్గురు, నలుగురు సైతం ప్రయాణిస్తూ రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వింతైన ధ్వనులతో శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్నారని తెలిపారు. శబ్ద కాలుష్యానికి బాధ్యులైన వారి ని గుర్తించి యువకులు, మైనర్ల తల్లిదండ్రులకు పోలీస్ శాఖ తరపున కౌన్సెలింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బైకులను వెంటనే సీజ్ చేయాలని పోలీసులను కోరారు.


## వైద్యశిబిరం సక్సెస్



ఖమ్మంపల్లిలో నిర్వహించిన ఉచితవైద్యశిబిరం

మునిపల్లి, మే 27 : మునిపల్లి మండలం ఖమ్మంపల్లిలో మంగళవారం నిర్వహించిన ఉచితవైద్యశిబిరం విజయవంతమైంది. కూకట్‌పల్లిలోని హోలిస్టిక్ ప్రైవేటు దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 200 మంది గ్రామస్తులు పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. వైద్యశిబిరంలో పలు రకాల వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు 30 మందికి శస్త్రచికిత్సల నిమిత్తం హోలిస్టిక్ దవాఖానకు రెఫర్ చేశామని వైద్యురాలు వర్షిణి తెలిపారు. నాయకులు సంగమేశ్వర్, మల్లన్న, గుడ్డుపటేల్, పాండు, వీరేశం, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీహెచ్‌లో అంతర్జాతీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న జావేద్ అక్తర్, షబానా ఆజ్మీ

సంగారెడ్డి మే 27(నమస్తే తెలంగాణ) : సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో స్పిక్‌మాకే పదో అంతర్జాతీయ సమ్మేళనానికి మంగళవారం ప్రముఖ సినీగేయరచయిత, కవి జావేద్ అక్తర్, బాలీవుడ్ నటి షబానా ఆజ్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జావేద అక్తర్ తాను రచించిన ఇన్‌ద ఆదర్ వర్డ్స్ నుంచి 'వో కమ్రా యాద్ ఆతా హై' కవితలను చదివి వినిపించారు. ఆవే కవితా పంక్తులను షబానా ఆజ్మీ ఆంగ్లంలో ప్రేక్షకులకు చదివి వినిపించారు. జావేద్ అక్తర్ కవితలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. అనంతరం జావేద్ అక్తర్‌తో స్పిక్‌మాకే వలంటీర్ రష్మిక మాలిక్ ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా జావేద్ అక్తర్ భారతీయ సంస్కృతి, కళలు, కవిత్వం, భాష, మతం తదితర అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం ప్రేక్షకులు, విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు జావేద్ అక్తర్, షబానా ఆ జ్మీ సమాధానాలు ఇచ్చారు. ఐఐటీహెచ్‌కు వచ్చిన జావేద్ అక్తర్, షబానా ఆజ్మీలను డైరక్టర్ బీఎస్ మూర్తి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పిక్‌మాకే జాతీయ చైర్‌పర్సన్ మోహన్ తివారి, ప్రొఫెసర్ బీఎస్ మూర్తి, స్పిక్ మాకే సభ్యులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న గుస్సాడీ నృత్యం**

స్పిక్‌మాకే పదో అంతర్జాతీయ సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన గోండుగుస్సాడీ నృత్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. సాయంత్రం ఐఐటీహెచ్ లెక్చర్ హాల్‌లో స్పిక్‌మాకే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా తెలంగాణకు చెందిన సాంప్రదాయ గిరిజన కళారూపమైన గోండు గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శించారు. ప్రముఖ గోండుగుస్సాడీ కళాకారులు కనక సుదర్శన్ బృందం గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శించింది. సాంప్రదాయ గోండు గుస్సాడీ నృత్యకళాకారుల వేషధారణతో కళాకారులు అరగంటపాటు ప్రదర్శన ఇచ్చారు. కనక సుదర్శన్ బృందం గోండు గుస్సాడీ నృత్య ప్రదర్శణ అందరినీ అలరింపజేసింది. పద్మభూషణ్ అవార్డు గ్రహీతలు ప్రముఖ హిందుస్తానీ గాయని బేగం పర్వీన్ సుల్తానా, స్లైడ్ గిటార్ వాద్యకళాకారులు విశ్వమోహన్ భట్ ఇచ్చిన ప్రదర్శన ప్రేక్షకులను ఎంతోగానే ఆకట్టుకున్నాయి.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

కంగ్టి, మే 27 : గ్రామాల్లో అభివృద్ధికి ప్రభుత్వం బిల్లులు అందించడంలో విఫలమైందని మాజీ సర్పంచ్‌ల ఆధ్వరంలో చేపట్టిన హైదరాబాద్ ముట్టడిని దృష్టిలో పెట్టుకొని కంగ్టి ఎస్సై దుర్గారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామ సర్పంచులను మంగళవారం అదుపులో తీసుకున్నారు.అరెస్టు చేసిన వారిలో సర్పంచులు కృష్ణా ముదిరాజ్, సాయిలు, బస్వారాజ్ పాటిల్, శంకర్, బసవప్ప ఉన్నారు.

## కేంద్ర మంత్రితో ముఖాముఖిలో గుమ్మడిదలవాసి



మంత్రి జీతిన్‌రామ్‌ను సన్మానిస్తున్న మైత్రిఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్

గుమ్మడిదల, మే 27 : కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (జౌళిశాఖ) పరిశ్రమల శాఖ మంత్రితో గుమ్మడిదల మున్సిపాలిటీ యువకుడు ముఖాముఖిలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఎంఎస్ఎంఈ కార్యాలయంలో ము న్సిపాలిటీకి చెందిన మైత్ర ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ఇందులో పీఎంఈజీపీ దావరా లబ్ధి పొందుతున్న చిన్నతరహా పరిశ్రమల యాజమాన్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రిని ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మున్సిపాలిటీ కేంద్రంలో మహిళా సంఘాల సభ్యు లు కొబ్బరిపీచులతో తయారు చేసే పరికరాల్లో శిక్షణ పొందారని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన ద్వారా ఎంతో మంది మహిళా సంఘాలతో పాటు, యువతీ, యువకులు ఉపాధి పొందుతున్నారన్నారు. కేంద్ర మంత్రితో ముఖాముఖిలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఉదయ్ కుమార్ గుమ్మడిదలలో తెలిపారు.

## ఐపీఎల్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

- దౌల్తాబాద్ సమీపంలోని వీఎస్ఆర్ ఫాంహౌస్‌పై పోలీసుల దాడులు
- 9 మందిపై కేసు నమోదు
- 5 కార్లు, 13 ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం

హత్నూర, మే 27 : ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ము ఠాపై పోలీసులు దాడిచేసి గుట్టురట్టుచేశారు. హత్నూర మండలం దౌల్తాబాద్ సమీపంలోని వీఎస్ఆర్ ఫాంహౌస్‌పై సోమవారం అర్ధరాత్రి దాడులు చేసి బెట్టింగ్‌కు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం హత్నూర ఎస్సై శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దౌల్తాబాద్ సమీపంలోని వీఎస్ఆర్ ఫాంహౌస్‌లో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నదని వచ్చిన సమాచారం మేరకు ప్రత్యేక పోలీసు నిఘావిభాగం అధికారులతో పాటు హత్నూర పోలీసులు దాడిచేసినట్లు తెలిపారు. పోలీసులను పసిగట్టిన కొందరు బెట్టింగ్‌కు పాల్పడుతున్నవారు పారిపోవడానికి ప్రయత్నించడంతో చాకచక్యంగా వ్యవహరించి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. సోమవారం జరిగిన ముంబై ఇండియన్స్-పంజాబ్ సూపర్‌కింగ్స్ ఐపీఎల్ క్రికెట్‌మ్యాచ్ బెట్టింగ్‌కోసం ఆన్‌లైన్‌లో మ్యా చ్‌త్రో ఏపీకే లింక్‌లో ఓం సైట్ ద్వారా డబ్బు లు చెల్లించి మ్యాచ్ చూస్తూ బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిపారు. బెట్టింగ్‌కు పాల్పడుతున్న మియాపూర్ ప్రాంతానికి చెందిన తుమ్మలి సంగమేశ్వర్, జేఎన్‌టీయూకు చెంది న మస్పాల్‌రాజు, కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మానగర్‌కు చెందిన మనికంఠ, హత్నూర మండలం దౌల్తాబాద్‌కు చెందిన ఆవులగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, మెదక్‌జిల్లా అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్‌కు చెందిన కాశం చెన్నక్రిష్ణాగౌడ్, నర్సాపూర్ పట్టణానికి చెందిన పైడిశ్రీనివాస్, అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడకు చెందిన ఈర్ల భాస్కర్, హత్నూర మండలం కాసాల గ్రామానికిచెందిన మద్దూరి దుర్గయ్య, దౌల్తాబాద్‌కు చెంది న హసారి శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 5 కార్లు, 13 సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, స్మార్ట్‌టీవీతోపాటు రూ.5590 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు.

## నేరాల అదుపునకు చర్యలు తీసుకుంటాం..

పటాన్‌చెరు రూరల్, మే 27 : నేరాల అదుపునకు చర్యలు తీసుకుంటామని పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్ అన్నారు. డీఎస్పీ రవీందర్‌రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్ 'నమస్తే తెలంగాణ'తో మంగళవారం పటాన్‌చెరు కార్యాలయంలో మాట్లాడారు. పటాన్‌చెరు పోలీస్ డివిజన్ పరిధిలో అసాంఘిక శక్తులపై గట్టి నిఘా పెట్టి శాంతిభద్రతను కాపాడుతామన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. మారుతున్న కాలంలో పుట్టుకొస్తున్న సరికొత్త నేరాలను అదుపు చేసేందుకు పూర్తి స్థాయిలో పనిచేస్తామని డీఎస్పీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జిన్నారం, మే 27 : బొల్లారం మున్సిపాలిటీ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. సీఐ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాకు చెందిన హిజాజ్ (36) లారీ క్లీనర్. మంగళవారం ఔటర్ రింగ్ రోడ్డుపై లారీ పంక్చర్ కావడంతో డ్రైవర్ ఇక్బాల్ భగవాన్‌తో కలిసి టైరు మారుస్తుండగా కంటైనర్ డ్రైవర్ జలీల్ వెనుక నుంచి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో క్లీనర్ హిజాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ ఇక్బాల్ భగవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గాయపడిన డ్రైవర్‌ను పటాన్‌చెరు దవాఖానకు, మృతదేహాన్ని పోస్టుమార్టం ని మిత్తం మార్చురీకి తరలించారు. ఘటనపై మృతుడి బంధువు ఎస్కే అబేద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టారు.

## బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి



బడిబాటలో ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చౌటకూర్, మే 27 : మండలంలోని ఉప్పరిగూడెంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. చౌటకూర్ కేంద్ర ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు గాజుల సుభాష్ బాబు అధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ బడీడు పిల్లలను ప్ర భుత్వ బడుల్లో చేర్పించాలంటూ ప్రచారం ని ర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీకాంత్ గౌ డ్, గోపికృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**హత్నూరలో..**

హత్నూర, మే 27 : ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు తెలిపారు. హత్నూర మండలం గుండ్ల మాచునూర్, బొక్కలగూడెం, పల్పనూర్, బోర్పట్ల, రెడ్డిఖానాపూర్, కాసాల, దౌల్తాబాద్ గ్రామాల్లో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంపై జీపుయాత్ర నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. నాయకులు కాశీనాథ్, శ్రీనివాస్‌రావు, చంద్రరాథోడ్ పాల్గొన్నారు.

**జిన్నారంలో..**

జిన్నారం, మే 27 : జిన్నారం మండలం శివానగర్, నల్తూర్ గ్రామాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. గ్రామంలో తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్యా విధానాలను అవగాహన క ల్పించారు. హెచ్‌ఎంలు సంధ్యారాణి, రాము లు మాట్లాడుతూ ప్ర భుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. సీఆర్పీ భాస్కర్ పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి కలెక్టరేట్, మే 21 : ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు అందిస్తున్న వృత్యంతర శిక్షణను సద్వినియోగం చేసుకుందామని రాష్ట్ర పరిశీలకుడు అవుసల భానుప్రకాశ్ పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని కరుణా స్కూల్ బీ సెంటర్‌లో నిర్వహిస్తున్న రెండో దశ ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. శిక్షణకు సంబంధించిన పలు ప్రశ్నలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కోర్సు ఇన్‌చార్జి తుకారం, రిసోర్స్ పర్సన్లు డాక్టర్ పూర్ణ కృష్ణ, సత్తయ్య, నాగభూషణం, సాయిలు పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మాణయ్య పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు



తహసీల్దార్‌ను సన్మానించిన మీసేవ సంఘం నాయకులు

సంగారెడ్డి, మే 27 : జిల్లా కేంద్రం తహసీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న జయరామ్‌ను మీసేవ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుంచి జనుము విత్తనాల పంపిణీ

జహీరాబాద్, మే 27 : మండల కేంద్రమైన న్యాల్‌కల్, హద్నూర్ గ్రామాల్లో బుధవారం నుంచి జనుము విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి అవినాశ్‌వర్మ తెలిపారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని డీసీఎంఎస్ కేంద్రానికి 64.8 క్వింటాళ్లు, హద్నూర్ పీఏసీఎస్‌కు 64.8 క్వింటాళ్ల జనుములు వచ్చాయని తెలిపారు. ఆసక్తిగల రైతులు పట్టాపాసు బుక్కు, అధార్ కార్డు జిరాక్స్ పత్రాలతో న్యాల్‌కల్ రైతు వేదిక వద్దకు రావాల్సి ఉంటుందని, వారికి విత్తనాలు తీసుకునేందుకు పర్మిట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

**గుమ్మడిదలలో..**

గుమ్మడిదల,మే 27: సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేసి అధిక దిగుబడి సాధించే విధంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నేడు మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలో, కానుకుంట గ్రామంలో నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి డీ. శ్రీనివాస్‌రావు ప్రకటనలో తెలిపారు.

### నేటి నుంచి బొంతపల్లిలో గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు

గుమ్మడిదల, మే 27 : మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వార్డులో నూతనంగా నిర్మించిన గ్రామదేవతల ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయాల గ్రామకమిటీ అధ్యక్షుడు కావలి శంకర్‌యాదవ్ తెలిపారు. మంగళవారం ఆహ్వానప్రతికను వీరభద్రస్వామి ఆలయకమిటీ మాజీ చైర్మన్ సద్దివిజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. జూన్ 2 వరకు ఉత్స వాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రేకుల షెడ్డు కూల్చివేత



రేకుల షెడ్డును తొలిగించిన రెవెన్యూ అధికారులు

అమీన్‌పూర్, మే 27 : అమీన్‌పూర్ మున్సిపలిటీ పరిధిలోని శంభుని కుంట ఎఫ్‌టీఎల్ స్థలంలో అక్రమంగా వేసిన షెడ్లను మంగళవారం రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో కూల్చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా నిర్మాణాలు చేపడితే కూల్చివేతలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### సుధాకర్ చారికి ఎస్సైగా ప్రమోషన్



సుధాకర్‌చారికి స్టార్ గుర్తు తొడుగుతున్న ఎస్పీ పారితోష్ పంకజ్

జిన్నారం, మే 27 : జిన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధు లు నిర్వహిస్తున్న సుధాకర్ చారి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ పొం దారు. మల్టీజోన్ – 2 ఐజీ ఆదేశాల మేర కు ఎస్పీ పారితోష్ పంకజ్ సుధాకర్‌చారికి స్టార్ గుర్తు తొడిగి అభినందించారు. సీఐ నయీముద్దీన్, ఎస్సై నాగలక్ష్మి, సిబ్బంది అభినందించారు.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా నా క్లయింట్ దిగువ వాటిని కొనుగోలు చేయదలిచారు:
మెడికల్ డివైసెస్ పార్క్, ఐపి సుల్తాన్‌పూర్, సుల్తాన్‌పూర్ గ్రామం, అమీన్‌పూర్ మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.లు 70, 174లో 8097.82 చ.మీటర్లు లేదా 9684.91 చ.గజాలు విస్తీర్ణం, ప్లాట్ నెం.లు M48 & M49పై గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు కలిగిన ఇండస్ట్రియల్ షెడ్/ ఆఫీస్ బిల్డింగ్ యావత్తు, మెసర్స్ అపాజ్ ఇండియా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మహ్మద్ శబుద్దీన్ తండ్రి శ్రీ మహ్మద్ హైదర్, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.M51, దక్షిణం: 100 అడుగులు (30.48m), తూర్పు: ప్లాట్ నెం.M50, పడమర: 60 అ.(18.24m) వెడల్పు రోడ్.
ఎవరికైనా పై సదరు విషయానికి సంబంధించి ఏదేని అభ్యంతరం లేదా క్లెయింలు కలిగి ఉన్నచో వారు సదరు ప్రకటన తేదీ నుండి ఏడు (7) రోజులలోగా వ్రాతపూర్వకంగా అభ్యంతరాలను మరియు అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును, ఎలాంటి అభ్యంతరాలను అందనిచో ఎటువంటి క్లెయింలు లేవని భావించబడును మరియు ఆతరువాత అందిన ఏవేని క్లెయింలు పరిగణించబడవు. నా క్లయింట్ సేల్ డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు.

సం/- **దేవాకర్.పి,** అడ్వకేట్
ప్లాట్ నెం.180/పి, త్రిమూర్తి కాలనీ, రోడ్ నెం.4,
మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026.
ఫోన్: (0)-27055585/ 27716501/
27731757/ 27735558,
మొబైల్ నెం.9849025380